# విష ప్రచారాన్ని తిప్పికొట్టాలి

- వార్డుల్లో అభివృద్ధిని చూడని ప్రతిపక్షాలు : ఎడ్మ సత్యం
- 1వ వార్డులో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

కల్వకుర్తి, నవంబర్ 4: ప్రతిపక్ష పార్టీలు చేసే విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా కల్వకుర్తి మున్సిపాలిటీ 1 వార్డులో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం హాజరయ్యారు. కార్యకర్తలతో మాట్లాడారు. వార్డులో ప్రచారాన్ని వేగవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ సూచించారు. ప్రతి గడపకు వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించడంతో పాటు, బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌కు ఓటు కోసం అభ్యర్థించాలని సూచించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఓటు వేస్తే అభివృద్ధి ఆగిపోతుందన్నారు. ఎన్నికల వరకు కలిసి కట్టుగా ముందుకు సాగాలని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహెద్, పీఏసీఎస్ చైర్మన్ జనార్దన్‌రెడ్డి, కౌన్సిలర్లు బోజిరెడ్డి, సైదులు గౌడ్, శ్రీనివాస్, తాహేర్, దాసు, పర్వతాలు, శివప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనేఅభి వృద్ధి

కల్వకుర్తి రూరల్, నవంబర్ 4: బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి సాధ్యమైందని ఏఎంసీ చైర్మన్ విజయ్‌గౌడ్, కల్వకుర్తి మండల వైస్ ఎంపీపీ గోవర్ధన్ అన్నారు. శనివారం కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పుల్లారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామ నాయకులతో కలిసి గడపగడపకూ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ బీజేపీలకు ఓటు వేస్తే అభివృద్ధి నిలిచిపోతుందని, ప్రతి ఒక్కరూ అభివృద్ధికి కట్టుబడిఉన్న.. నిత్యం ప్రజల మధ్య ఉండే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌కు తమ ఓటును వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, మల్లేశ్, బాలయ్య, లింగం, రాంరెడ్డి, కార్యకర్తలు ఉన్నారు.



1వ వార్డులో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

## ప్రతి ఇంటికీ సంక్షేమం..

కడ్తాల్, నవంబర్ 4: నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి జైపాల్ యాదవ్‌కి పట్టం కట్టాలని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. మండలంలో జైపాల్‌యాదవ్‌కి మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులు ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన పథకాలతోపాటు మ్యానిఫెస్టోని వివరిస్తూ, బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్‌కు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం అందించిన పథకాలు ప్రతి ఇంటికి చేరాయన్నారు. కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, గ్రామాధ్యక్షుడు నర్సింహ, ఉప సర్పంచ్ రామకృష్ణ, మాజీ సర్పంచ్ చెన్నయ్య, నాయకులు గంప శ్రీను, నరేందర్‌రెడ్డి, భిక్షపతి, రామచంద్రయ్య, మహేశ్, ఇర్షాద్, అంజి, శ్రీకాంత్, నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.



కల్వకుర్తి రూరల్ : మార్చాలలో పార్టీ నాయకులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు




కడ్తాల్‌లో ప్రచారం చేస్తున్న సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి

## బీఆర్ఎస్‌లోకి కొత్తతండా వాసులు



ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న కొత్తతండా వాసులు

వెల్దండ నవంబర్ 4: మండల పరిధిలోని కొత్తతండాకు చెందిన పలువురు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కుప్పగండ్ల గ్రామ మాజీ సర్పంచ్, సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ ముదిరాజు ఆధర్యంలో తండా వాసులు 50 మంది కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సమక్షంలో పార్టీలో చేరారు. గులాబీ కండువాలు వేసి ఎమ్మెల్యే వారిని ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో వార్డు సభ్యులు రవినాయక్, బుడ్యానాయక్, పుల్యా, తార్‌సింగ్, దేవుజా, శంకర్,జానీ, పత్యా తదితరులు ఉన్నారు.

## రెండో రోజు నామినేషన్లు నిల్

కల్వకుర్తి రూరల్, నవంబర్ 4: తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్‌లో భాగంగా రెండోరోజు శనివారం అభ్యర్థుల నుంచి నామినేషన్లు దాఖలు కాలేదని కల్వకుర్తి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీను శనివారం తెలిపారు.

## కొట్రలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

వెల్దండ నవంబర్ 4: మండల పరిధిలోని కొట్రలో బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా శనివారం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేయాలని, జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలుపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్‌రావు, మండల రైతు బంధుసమితి అధ్యక్షుడు భాస్కర్‌రావు, మాజీ ఎంపీటీసీ కడారి కృష్ణయ్య, గ్రామ అధ్యక్షుడు సత్యనారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేటీఆర్ సభకు భారీగా తరలిరండి




మాట్లాడుతున్న జూపల్లి భాస్కర్‌రావు

వెల్దండ, నవంబర్ 4: ఆమనగల్లు పట్టణంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని వెల్దండ సింగిల్‌విండో చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావు పిలుపునిచ్చారు. శనివారం వెల్దండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ బీదల పార్టీ అని, ప్రతి ఇంటికి పథకాలు అందుతున్నాయన్నారు. బడుగు బలహీనవర్గాల నేత జైపాల్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్, సర్పంచులు వెంకటేశ్వరావు, సాయికుమార్, శ్రీనునాయక్, నాగులునాయక్, నాయకులు జైపాల్ నాయక్, గోపాల్ నాయక్, ఆనంద్, శివ, వెంకటయ్య, వెంకట్‌ముదిరాజ్, ఎంఎస్‌గౌడ్, ప్రసాద్, దేవేందర్, శేఖర్, భీమయ్యగౌడ్, నిరంజన్, మల్లయ్య ఉన్నారు.

## దేవునిపడకల్‌లో జోరుగా ప్రచారం



ప్రచారం చేస్తున్న నాయకులు

తలకొండపల్లి, నవంబర్4: తెలంగాణలో సంక్షేమ పాలన అందాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్ అన్నారు. శనివారం దేవునిపడకల్‌లో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్, గ్రామ అధ్యక్షుడు అంజయ్య, నాయకులు స్వామిగౌడ్, సత్యం ముదిరాజ్ ఉన్నారు.

## కుటుంబానికి పరామర్శ

కడ్తాల్, నవంబర్ 4: మండల కేంద్రానికి చెందిన గాజుల శ్రీనివాస్ అకాల మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. శనివారం శ్రీనివాస్ చిత్రపటానికి ఆయన నివాళులర్పించారు. కుటుంబాన్ని సర్పంచ్ పరామర్శించి రూ.5వేలు అందజేశారు. అశోక్‌ముదిరాజ్, కొమురయ్యయాదవ్, నాగరాజు, శేఖర్, రమేశ్‌చారి ఉన్నారు.



నివాళులర్పిస్తున్న సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి

## మోసపూరితహా మీలు నమ్మొద్దు



బీఆర్ఎస్‌లో చేరుతున్న గుర్లకుంట తండా యువకులు

కడ్తాల్/మాడ్గుల, నవంబర్ 4: కాంగ్రెస్ నాయకులు ప్రకటిస్తున్న మోసపూరిత హామీలను ప్రజలు నమ్మవద్దని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ముద్విన్, చరికొండ, పల్లెచెల్క తండా, కడ్తాల్ గ్రామ పంచాయతీలోని గుర్లకుంట తండాకి చెందిన 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు జెడ్పీటీసీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మెచ్చి, వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో గ్రామాలు, తండాలు ఎలా ఉన్నాయో? ప్రస్తుత పరిస్థితి ఎలా ఉందోనని ప్రజలు గమనించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పరమేశ్, వైస్ ఎంపీపీ ఆనంద్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్ గుప్తా, సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, భారతమ్మ, యాదయ్య, సులోచన, కమ్లీ, లోకేశ్‌నాయక్, ఎంపీటీసీలు గోపాల్, లచ్చిరాంనాయక్, మహేశ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌దేవిజయ ం

మాడ్గుల మండలంలోని పాత బ్రాహ్మణపల్లిలో బీఆర్ఎస్ నాయకులు శనివారం ప్రచారం నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని గ్రామ అధ్యక్షురాలు అంజమ్మ ప్రారంభించారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలపించాలని కోరారు. కార్యక్రమంలోని కట్ట లక్ష్మయ్య, చంద్రయ్య, లక్ష్మీనారాయణ, వెంకటయ్య, తిరుపతి, యాదగిరి, లక్ష్మన్, శ్రీను, భాగ్యమ్మ, వెంకటమ్మ, చంద్రమ్మ, అలివేలు పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్ సభను విజయవంతంచేయా లి

కడ్తాల్, నవంబర్ 4: ఆమనగల్లు పట్టణంలో ఆదివారం నిర్వహించనున్న మంత్రి కేటీఆర్ ఎన్నికల ప్రచార సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పరమేశ్, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీటీసీ నివాసంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, రైతుబంధు సమితి జిల్లా సభ్యు డు శ్రీనివాస్‌రెడ్డి, మండల, గ్రామాధ్యక్షులు వీర య్య, గంప శ్రీను, నర్సింహ, సర్పంచులు లక్ష్మీనర్సింహారెడ్డి, రవీందర్‌రెడ్డి, హరిచంద్‌నాయక్, తులసీరాంనాయక్, యాదయ్య, లోకేశ్‌నాయక్, సులోచ న, భారతమ్మ, ఎంపీటీసీలు లచ్చిరాంనాయక్, గోపా ల్, మంజుల, ప్రియ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.